


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 28-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 240 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# కుటుంబ తలరాతలు మార్చేది విద్యే

- విద్యకు పెద్దపీట
- మూడేళ్లలో రూ.52,600 కోట్లతో సంస్కరణలు
- శ్రీకాకుళంలో మూడవ విడత అమ్మఒడి నిధులు విడుదల
- ప్రజల ఆశీస్సులతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతా
- రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి





శ్రీకాకుళం, (విజయభాను న్యూస్) : దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది, సమాజంలో ప్రతి ఒక్కరి తలరాతలు మార్చేది విద్య మాత్రమేనని, అందుకే విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో ఏర్పాటుచేసిన అమ్మఒడి 3వ విడత ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చెరగని చిరునవ్వులతో ఆప్యాయతను చూపిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రోజు ఆ దేవుని దయవలన ఒక మంచి కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టడం జరుగుతుందని, 43 లక్షల 96 వేల మంది తల్లులకు, తద్వారా 80 లక్షల మంది పిల్లలకు బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లోకి రూ.6595 కోట్లను జమచేయడం జరుగుతుందన్నారు. తమ పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేసి అక్కచెల్లెమ్మలకు తోడుగా ఉండే మంచి అన్నయ్యగా గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మీ కుటుంబాల భవిష్యతును మీ పిల్లల చదువుల్లోనే చూసుకుంటున్న ఆ పిల్లల తల్లులకు, నా అక్క చెల్లెమ్మలకు మీ కుటుంబ సభ్యుడు మీ జగన్ బెస్ట్ విషెశ్ చెబుతున్నట్లు చెప్పారు. ఒక మనిషి, కుటుంబ బ్రతుకును, తలరాతను మార్చే శక్తి ఒక్క చదువుకే ఉందని, ఒక సమాజం తలరాతను, దేశ తలరాతను మార్చేది చదువేనని అన్నారు. చదువులు ఎక్కువగా ఉన్న దేశాలలో ఆదాయాలు ఎక్కువగా ఉంటాయని, తద్వారా తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని, దీనికి కారణం కేవలం విద్యేనని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.

కాబట్టి చదువే మన ఆస్తి అని, ఏ ప్రభుత్వం అయిన కూడా చదువుల మీద పెట్టే ప్రతి పైసా కూడా భవిష్యత్తుకు పెట్టే పవిత్రమైన పెట్టుబడిగా భావించాలని విమర్శించే వాళ్లం దరకూ తెలియజేస్తున్నానని అన్నారు. ఓ తరాన్ని మార్చేగలిగే శక్తి చదువుకే ఉందని, ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి బ్రతకగలిగే శక్తి చదువుకు ఉందని, అటువంటి మెరుగైన, నాణ్యమైన చదువులు అందాలనే తపన, తాపత్రయంతో గత మూడేళ్లుగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ప్రతి ఒక్క బిడ్డకు, పాపకు హక్కుగా, బాధ్యతగా విద్య అందాలనే ఉద్దేశ్యంతో జగనన్న అమ్మఒడి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు.

మన ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మంచి పథకం ఇదని, ఈ పథకం క్రింద 1వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు చదువుతున్న దాదాపు 80 లక్షల మంది పిల్లలకు 43,96,402 మంది తల్లుల ఖాతాల్లోకి నేరుగా 6,590 కోట్ల రూపాయలను జమచేయడం జరుగుతుందని

తరువాయి 2లో..

## తెలంగాణలో కాళింగులను బీసీ-ఏ లో చేర్పించండి

- సీఎం జగన్ కు వినతి పత్రం సమర్పించిన కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : ఉమ్మడి రాష్ట్రంలో కాళింగులు బీసీ-ఎ వెనుకబడిన తరగతుల జాబితాలో ఉండేవారని రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో కాళింగులను బీసీ-ఎ నుంచి తొలగించి ఓసి లో చేర్చారని దీనిపై తమరు దృష్టి సారించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తెలంగాణలో బీసీ-ఏ లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కోరారు. సోమవారం శ్రీకాకుళం వచ్చిన సందర్భంగా కాలింగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలో 20 లక్షల మంది కాలింగులు జీవిస్తున్నారని శ్రీకాకుళం లో అత్యధికంగా జనాభా కలిగి ఉన్నారని జిల్లా వెనుకబడిన దృష్ట్యా జిల్లాలో ఎడ్యుకేషన్ ఇన్సిట్యూట్ ఏర్పాటు చేయాలని కాళింగ పెద్దలు నిర్ణయించిన దృష్ట్యా దీని ఏర్పాటుకు శ్రీకాకుళంలో లిఐదులి ఎకరాల స్థలాన్ని కేటాయించాలని తిలక్ కోరారు. అలాగే బ్రిటీష్ కాలం నుంచి నందిగాం మండలం టెక్కలి రెవెన్యూ డివిజన్ లో వుండేదని అయితే ఇటీవల డివిజన్ ల బైఫర్ కేషన్ లో నందిగాం పలాస రెవిన్యూ డివిజన్ విలీనం చేయడం వల్ల ఈ మండల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై చర్యలు తీసుకొని నందిగాం ను టెక్కలి లో యదావిధిగా కొనసాగించాలని కోరారు. అలాగే వెనుకబడిన నందిగాం మండలం లో బీసీ బాలుర వసతి గృహం మంజూరు చేయాలని కోరారు.

నందిగాం మండల జీవనాధారమైన ఆఫ్ షోర్ రిజర్వాయర్ కు 855 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి పేరాడ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను తదితరులు ఉన్నారు.

## సీఎం జగన్ పర్యటనలో కేంద్ర మాజీ మంత్రి అలక

వార్త 8లో....

## జిల్లాలో పరిశ్ర మల స్థాపనకు మంచి అవకాశాలు ఉన్నాయి

- ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలి
- పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలు ఉన్నాయని పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. సోమవారం సాయంత్రం వి.ఎమ్.ఆర్.డి.ఎ చిల్డ్రన్ ఎరీనాలో జరిగిన అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవానికి మంత్రి గుడివాడ అమర్ నాథ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎలాంటి పరిశ్రమలు స్థాపించడానికైన మౌలిక వసతులు ఉన్నాయని, రాష్ట్ర పురోగతికి ఎంఎస్ఎంఈ లు కీలకమన్నారు. వీటి ద్వారానే చాలా వరకు ఉత్పత్తి జరుగుతుందని, ముందు ముందుకు దీనికి ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, పరిశ్రమల ఏర్పాటులో ఉన్న ప్రోత్సాహకాలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. వివిధ రంగాల్లో పరిశ్రమలు జిల్లాకు రావాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. రానున్న ఒకటి, రెండు సంవత్సరాల్లో పరిశ్రమల ఏర్పాటులో రాష్ట్రంలో మన జిల్లా ముందంజలో ఉంటుందని

తరువాయి 7లో..



## సీఎం జగన్‌ను కలిసిన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



**అమరావతి** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కలిశారు. ఆత్మకూరు ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిచిన విక్రమ్‌రెడ్డిని సీఎం జగన్ అభినందించారు. ఎమ్మెల్యే వెంట

తరువాయి 4లో..



# జోన్ 2 స్పందన కు 5 వినతులు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్ 2 జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించారు. జోన్ 2 పరిధిలో ఉన్న వార్డులలో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకి వినతులు అందాయి. ఎలక్టరికల్ విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 3 చొప్పున వచ్చాయి. స్పందన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలనీ జోన్ 2 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# 69వ వార్డులో పర్యటించిన కమిషనర్




**విశాఖపట్నం,** (విజయభాను న్యూస్) : జివిఎంసి నిధులతో వార్డులో అభివృద్ధి పరుస్తున్న రహదారి పనుల నాణ్యతను జివిఎంసి కమిషనర్ పరిశీలించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆరవ జోన్, 69వ వార్డు పరిధిలోని తుంగ్లం, కాపుతుంగ్లం, ఆటో నగర్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తుంగ్లంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బీటి రోడ్డును, మరో 20 లక్షల రూపాయలతో తుంగ్లం గ్రామం లోపల నిర్మిస్తున్న సి.సి. రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులలో పర్యటిస్తూ తడి-పొడి చెత్త సేకరించే విధానాన్ని పరిశీలించారు. తడి-పొడి చెత్త వేరు చేసి ప్రజలు ఇవ్వడం లేదని, తడి-పొడి చెత్త వేరువేరుగా ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. వార్డులో పారిశుద్ధ్యం సరిగా నిర్వహించలేదని శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ కార్యదర్శుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త తరలించే వాహనం ప్రతి రోజు సమయానికి వస్తుందా లేదా అని స్థానిక ప్రజలను ఆరా తీశారు. నిర్ణీత సమయానికే పిన్ పాయింట్ వారిగా చెత్త తరలించే వాహనం ఉండాలని అధికారులను ఆదేశించారు.

వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని కాలువలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వార్డులో ప్లాస్టిక్ అధికంగా కనిపిస్తుందని, పూర్తిగా నిషేధించిన ప్లాస్టిక్ బదులు గుడ్డ, నార సంచులను వినియోగించాలనిల తెలిపారు. ప్రతి దుకాణం ముందు చెత్త బుట్టలు ఉండాలని, ప్లాస్టిక్ నిషేధిత స్టిక్కర్ అతికించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, వార్డు కార్పొరేటర్ స్థానిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆటోనగర్ రోడ్డు ఆక్రమణకు గురవుతుందని, ఆ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచే విధంగా గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని కమిషనర్ కు వివరించగా కమిషనర్ స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శ్రీధర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణ, ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులుల తదితరులు పాల్గొన్నారు.




# "స్పందన" కార్యక్రమం నిర్వహించిన అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ



**విశాఖపట్నం,** (విజయభాను న్యూస్) : సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ "స్పందన" కార్యక్రమంను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు వారి ఛాంబర్లో నిర్వహించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 48 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 09, మూడవ జోనుకు 11, నాలుగవ జోనుకు 06, అయిదవ జోనుకు 11, ఆరవ జోనుకు 05, ఎనిమిదవ జోనుకు 01, మెయిన్ ఆఫీసునకు 05, మొత్తము 48 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా విభాగానికి 03, రెవెన్యూ విభాగానికి 06, ప్రజారోగ్యానికి 04, టౌన్ ప్లానింగ్ కు 17, ఇంజినీరింగ్ కు 08, యుసిడి కి 09, హార్టికల్చర్ కు 01 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జె.డి.(అమృత్) విజయ భారతి, డి.సి.(రెవెన్యూ) పి. నల్లనయ్య, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిసిపి శిల్ప, డి.పి.ఒ. చంద్రిక, ఎఫ్.ఎ.ఎ.ఒ. మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు రాజా రావు, శ్యాంసన్

# విశాఖ విమానాశ్రయంలో సీఎం కి స్వాగతం పలికిన ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, వరుదు కళ్యాణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): శ్రీకాకుళం పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రయంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబందించిన పలు అంశాలను సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఏంమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, చైర్మన్ లు పాల్గొన్నారు.



*శ్రీకాకుళం పర్యటనలో భాగంగా విశాఖ విమానాశ్రయంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.*

# మీటర్ రీడర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*ఆర్.కె.ఎస్.వి.కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు*




**విశాఖపట్నం,** (విజయభాను న్యూస్) : ఎపిఇపిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు విశాఖ ప్రధాన కార్యదర్శి ఆర్కెఎస్వి కుమార్ డిమాండ్ చేసారు. ఈ రోజు జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీస్లో మీటర్ రీడర్స్ 5జిల్లాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20సం?రాల నుంచి ఇపిడిసిఎల్ పరిధిలో సుమారు 1680 మంది పనిచేస్తున్నారని వీరికి కనీస వేతనాలు అమలు కావటం లేదన్నారు. జగన్మోహన్రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా మీటర్ రీడర్లు విపరీతమైన దోపిడీకి గురవుతున్నారని, పని ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని తాము అధికారంలోనికి వస్తే మీటర్ రీడర్లలందరినీ విద్యుత్ సంస్థలో విలీనం చేస్తామని చెప్పారన్నారు. కానీ నేడు కార్మికులపై పని భారం పెరిగే విధంగా "16రోజుల పని దినాలను" తగ్గిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికై చాలచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ నిర్ణయం వల్ల ఉపాధి రక్షణ పోతుందన్నారు.

ప్రస్తుతం ఇస్తున్న పీసు రేటు విధానాన్ని రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, పండగ, ఇతర పబ్లిక్ సెలవు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, డోర్ లాక్ సర్వీస్లకు జీతంలో కోతలు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తేది: 01%--07--%2022న ఎపిఇపిడిసిఎల్ సిఎండి ఆఫీస్ వద్ద ధర్నా చేపడుతున్నామని ఈ ధర్నాలో మీటర్ రీడర్ల అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

ఈ సమావేశంలో ఎపిఇపిడిసిఎల్ నాయకులు ఎల్.రామకృష్ణ, కె.ఎస్.డి.యస్.కె.రెడ్డి, విశాఖ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు ఓ.శ్రీనివాసరావు, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాజీ, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.పి.భూషణ్రెడ్డి, మరియు ఇతర డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కుటుంబ తలరాతలు మార్చేది విద్యే

ప్రభుత్వాలు లేవని స్పష్టం చేసారు. రాష్ట్రంలో నిరక్షరాస్యులు ఉండకూడదని, అందరూ చదువుకోవాలని, విద్య కోసం పెడుతున్న ఖర్చు ఇది సంక్షేమం కోసం కాదు రాష్ట్రానికి, దేశానికి పెట్టుబడి అని ఆలోచించాలన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ఒక చాలెంజ్గా, దీర్ఘకాలిక ప్రణాళికతో చేస్తుందని, తన సుధీర్ఘమైన పాదయాత్రలో ప్రజలకిచ్చిన మాట మేరకు ఇచ్చిన హామీలు 95 శాతం అమలుచేశామని ఆయన మంత్రివర్గ సభ్యుడిగా గర్వపడుతున్నట్లు చెప్పారు. నాయకుడంటే విలువలతో కూడిన సాంప్రదాయాలు ఉండాలని, మాట ఇస్తే నెరవేర్చాలి అని రాజకీయాలలో కొత్త ఒరవడి తీసుకొచ్చారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినప్పటికీ ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన వారికి తెలుసు, ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని, మాట ఇస్తే అమలుచేసే ప్రభుత్వమిదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామినైనందుకు నేను విద్యాశాఖ మంత్రిగా గర్వంగా భావిస్తున్నానని తెలిపారు.

అమ్మఒడి లబ్ధిదారు శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని గురుగుబెల్లి నిహారిక మాట్లాడుతూ నేను మిమ్మల్ని జగన్ మామయ్య అని పిలవాలని అనుకుంటున్నానని అన్నారు. జగన్ మామయ్యకు మా విద్యార్థుల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలని తెలిపారు. మా విద్యార్థుల కోసం జగన్ మామయ్య ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టారని, అందులో అమ్మ ఒడి అద్భుతమైన పథకం అని అభివర్ణించారు. రూ. 15 వేలు నేరుగా మా అమ్మ అకౌంట్లో వేస్తున్నారని, ఇందులో ఎలాంటి అవినీతికి తావులేదని, నా భవిష్యత్ చదువుల కోసం ఈ డబ్బు దాచుకున్నానని అన్నారు. జగనన్న విద్యాకానుకలో మంచి నాణ్యమైన యూనిఫాం, షూస్, సాక్స్ ఇలా ప్రతీది చక్కగా ఉన్నాయని, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ చాలా బావుందన్నారు. జగనన్న గోరుముద్ద లో చక్కటి పౌష్టికాహారం ఇస్తున్నారు, గతంలో ఇలా ఉండేది కాదని, నేను ఇంటి నుంచి బాక్స్ తెచ్చుకుని తినేదానినని అన్నారు. కానీ జగన్ మామయ్య పెడుతున్న భోజనం చాలా రుచికరంగా ఉండడంతో నేను చాలా సంతోషంగా ఇక్కడే తింటున్నానని, మన బడి - నాడు నేడు కార్యక్రమం చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. గతంలో మా స్కూల్లో టాయిలెట్స్ లేవని, కానీ ఇప్పుడు చక్కటి టాయిలెట్స్, గ్రానైట్ ఫ్లోరింగ్ క్లాస్ రూమ్స్, గోడలపై చక్కటి చిత్రాలు, మంచి ఫర్నీచర్, గ్రీన్ చాక్బోర్డ్ అన్నీ ఉన్నాయని, మీరు చరిత్ర సృష్టించారని కితాబిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అనేది విప్లవాత్మక నిర్ణయమని, జగన్ మామయ్య వల్ల నేను ఇంగ్లీష్లో మాట్లాడగలుగుతున్నానని, దిశ యాప్ వల్ల మహిళలు అంతా తమ సోదరుడు ఉన్నారన్న ధైర్యంతో ఒంటరిగా వెళ్ళగలుగుతున్నారని తెలిపారు. నేను పాదయాత్రలో మిమ్మల్ని చూశానని, నాకు అప్పుడు కన్నీళ్ళు వచ్చాయని, ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని చూస్తున్నానని. మీరు నిజమైన నాయకుడని కొనియాడారు. జగన్ మామయ్య మీరు రాజన్నకు పుత్రుడు, రైతన్నకు మిత్రుడు, అక్కచెల్లెల్లకు అన్నతమ్ముడు, మాలాంటి పిల్లలకు విద్యాదేవుడు, ఇంతకంటే ఇంకేం చెప్పలేను, థ్యాంక్యూ సార్ అని అన్నారు.

గార మండలం రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు గ్రామానికి చెందిన జగనన్న అమ్మఒడి లబ్ధిదారు తల్లి కె.రమణమ్మ మాట్లాడుతూ ఈ రోజు మాకు పండుగ వాతావరణమని, నవరత్నాలలో భాగమైన అమ్మ ఒడి మా జిల్లాలో ప్రారంభించినందుకు మా తల్లుల తరపున, మా జిల్లా తరపున మీకు అభినందనలు తెలిపారు. పిల్లలకు అమ్మఒడి సరిపోదని, ఇంకా కావాలని జగనన్న విద్యా కానుక కిట్లో ఇస్తున్న ప్రతి వస్తువు మాకు చాలా ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలకు లాగా మా పిల్లలను బడికి పంపుతున్నామని, పిల్లలు బాగా చదవాలంటే వారికి బలం ఉండాలనే ఉద్దేశ్యంతో పౌష్టికాహారం ఇవ్వాలని జగనన్న గోరుముద్ద పథకం ప్రవేశపెట్టారన్నారు. తల్లితండ్రులుగా కూడా అలాంటి భోజనం ఇవ్వలేమని, మేం కూడా ఆలోచించని విధంగా మీరు మా భారాన్ని మీ భుజాలపై వేసుకుని నడిపిస్తున్నారు. మీరు ప్రవేశపెట్టిన ప్రతీ పథకం మా తలుపుతట్టి ఇంటికే ఇస్తున్నారన్నారు. ఇలా ఆలోచించే సీఎంగా మొట్టమొదటిసారి మిమ్మల్నే చూస్తున్నామని, ఇలాంటి సీఎం ఎల్లకాలం మాకు ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, విజయనగరం పార్లమెంటు సభ్యులు కె. చంద్రశేఖర్, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు వి.కళావతి, గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, కంబాల జోగులు, డిసిసిబి అధ్యక్షలు కరిమి రాజేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ అధ్యక్షులు పి. తిలక్, కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, డి.ఐ.జి హరికృష్ణ, జిల్లా ఎస్పీ రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత, సీతంపేట ఐటిడిఏ పిఓ బి. నవ్య, జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.అన్నారు. ఈ మూడేళ్లలో నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి, తల్లుల ఖాతాల్లోకి రూ.19,618 కోట్లను నేరుగా దేవుని దయతో జమచేయగలిగామన్నారు. ఏ తల్లైనా కూడా తమ పిల్లల్నిబాగా చదివించుకోవాలని ఆరాటపడుతుందని, కాని ఆర్థిక ఇబ్బందులతో మద్యలోనే చదువు నిలిపివేసే పరిస్థితి శాపంగా మారకూడదనే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ముఖ్యమంత్రి వివరించారు. తన 3,648 కి.మీ సాగిన పాదయాత్రలో ప్రతి తల్లీ, చెల్లెమ్మ కష్టాలను చూసానని, ఆ ప్రతీ చెల్లెమ్మకు నేనున్నానని చెప్పానని, చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మూడవసారి కూడా అమ్మఒడి పథకాన్ని అమలుచేస్తున్నామని అన్నారు. మనం అమలుచేస్తున్న జగనన్న అమ్మఒడి, మనబడి %--% నాడు నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న వసతిదీవెన, జగనన్న విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, సిబిఎస్సితో పాటు అయితే ఈ రెండు వేల రూపాయలకు సంబంధించి కొందరు విమర్శలు చేస్తున్నారని, ఏ ఒక్కరైనా వారి జీవితంలో పిల్లల్ని చదివించే అమ్మకు అమ్మఒడి క్రింద ఒక్క రూపాయైనా చెల్లించలేదని, అటువంటి వారు ప్రభుత్వం ఇచ్చే రూ.15వేల నుండి పాఠశాల బాగుకొరకు రూ.2వేలు అడుగుతుంటే విమర్మలు గుప్పిస్తున్నారని అన్నారు. మేనిఫెస్టోను ఒక బైబిల్, ఖురాన్, భగవత్గీతగా భావించి అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 95 శాతం పూర్తిచేయడం జరిగిందన్నారు. పిల్లలందరికీ బంగారు భవిష్యతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో దేశంలోనే అతి పెద్ద ఎడ్యుకేషన్ టెక్ కంపెనీ బైజుస్ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, శ్రీమంతుల పిల్లలు మాత్రమే ప్రతి ఏటా రూ.24వేలు ఖర్చుచేస్తే తప్ప రాని ఈ బైజూస్ యాప్ ఈరోజు పేదపిల్లలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. బైజుస్ యాప్ ద్వారా వీడియోల యానిమేటెడ్ బొమ్మలతో 4వ తరగతి నుండి 10వ తరగతి పిల్లలకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది నుండి బైలింగ్వల్ టెక్ట్సు బుక్సుతో, సులభమైన, సరళమైన రీతిలో బైజూస్ తో విద్యను అందించడం జరుగుతుందన్నారు. మూడేళ్లలో 52,600 కోట్ల రూపాయలు కేవలం విద్యకోసం, పిల్లల జీవితాలను మెరుగుపరచేందుకు, తల్లులకు మంచి చేయాలనే తపనతో, పేదరికం నుండి బయటపడేయాలనే తాపత్రయంతో వేసిన అడుగులే ఈ సంస్కరణలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఇన్ని మంచి కార్యక్రమాలు విద్యారంగంలో చేపట్టినందువల్లనే 2018లో 1 నుండి 10వ తరగతి వరకు 37 లక్షల 21వేల మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తే, 2021-22లో 44 లక్షల 30 వేలకు విద్యార్థుల సంఖ్య పెరిగిందని, దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యతను ఇస్తున్నారని, అలాగే 2018 నుండి ఇప్పటివరకు 2లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు మారారని, ఇవన్నీ కూడా విద్యారంగంలో జరుగుతున్న మార్పువలన వచ్చినదేనని ఆయన అభిప్రాయపడ్డారు. మన ప్రభుత్వం ద్వారా జరిగిన మంచిని కొలబద్దగా తీసుకోవాలని, భవిష్యతులో మరిన్ని మంచి కార్యక్రమాలను అందించేందుకు మీ తోడ్పాటు ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కోసం మంత్రి ధర్మాన ప్రసాదరావు కోరిన కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధికి రూ. 10 కోట్లు, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కు రూ.69కోట్లు, శ్రీకాకుళం ఆమదాలవలస 4లైన్ల రహదారి నిర్మాణానికి ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసామని, భూసేకరణ కోసం అదనంగా మరో రూ.18కోట్లు అడిగారని వాటిని మంజూ, హిరమండలం రిజర్వాయర్ లోకి వంశధార నుండి గొట్టా బ్యారేజివద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ( నేరెడి బ్యారెజ్ పనులు జాప్యం అవుతున్న నేపథ్యంలో ) రూ.189 కోట్లతో ప్రాజెక్టును మంజూరుచేస్తున్నట్లు చెప్పారు. మహేంద్రతనయ ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులకు రూ.855 కోట్లు మంజూరుచేసి ఆ పనులు కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టబోతున్నట్లు చెప్పారు. ఆ ప్రోజెక్టుకు అదనంగా పాతపట్నం నియోజక వర్గంలోని మూడు మండలాలను కూడా తాగునీటి అవసరాల కోసం చేర్చమని శాసనసభ్యులు రెడ్డి శాంతి అడిగారని, ఇందుకోసం రూ.265 కోట్లు అదనంగా ఖర్చుచేసి దాదాపు రూ.1,000కోట్లతో ఈ పైపు లైన్ ప్రాజెక్టును పూర్తిచేయనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇంకా మంచి చేసే అవకాశం రావాలని కోరుతూ, బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లోకి అమ్మఒడి మూడవ విడత నిధులను ముఖ్యమంత్రి విడుదల చేసారు. అనంతరం తల్లుల ఖాతాలకు చెల్లించే చెక్కును పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, విజయనగరం పార్లమెంటు సభ్యులు కె. చంద్రశేఖర్, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు వి.కళావతి, గొర్లె కిరణ్ కుమార్, రెడ్డి శాంతి, కంబాల జోగులు, డిసిసిబి అధ్యక్షలు కరిమి రాజేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ అధ్యక్షులు పి. తిలక్, కళింగ కోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, డి.ఐ.జి హరికృష్ణ, జిల్లా ఎస్పీ రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీత, సీతంపేట ఐటిడిఏ పిఓ బి. నవ్య, జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళు పట్టాలని అందజేసిన కార్పొరేటర్ డి.కొండబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవిఎంసీ భీమిలీ జోన్ 4వ వార్డు లో చేపలుప్పాడ లో కార్పొరేటర్ డి.కొండబాబు రెండోవిడత లో 40 ఇళ్ళు పట్టాలని అందజేశారు.

# వెన్నెలపాలెంలో బాధుడే-బాధుడు



పరవాడ (విజయభాను న్యూస్) : పెందుర్తి నియోజక వర్గం ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి ఆధ్వర్యం లో పర వాడ మండలం తెలుగు దేశం పార్టీ మండల అధ్య క్షుల వియ్యపు చిన్నా అధ్యక్షతన వెన్నెలపాలెం గ్రామం లో "బాదుడే - బాధుడు " కార్యక్రమం డోర్ టు డోర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ మండల అధ్యక్షులు మాస వరపు అప్పల నాయుడు, పైలా రథాల సన్యాసిరావు (మాజీ ఎంపిటిసి), ఇంధల కొండల రావు (మాజీ ఎంపిటిసి), పైలా వరలక్ష్మి (మండల మహిళా అధ్యక్షురాలు), గొంప మారు నాయుడు (గ్రామ కమిటి అధ్యక్షులు), వాసిరెడ్డి ఈశ్వరరావు, లోకిరెడ్డి అభినాయుడు, బోజంకి నాయుడు,పైలా కనకరాజు, బండారు సతీష్,బండారు వీరు నాయుడు, పైలా ప్రసాద్, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం





అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : మండలం లోని పద్మాపురం. మరియు గన్నెల. పంచాయతీ లో సోమవారం. శాసనసభ్యులు. చిట్టి. పాల్గుణ అధ్యక్షతన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే. మాట్లాడుతూ ప్రతి రైతు ఈ కేంద్రానికి రైతులకు ఉపయోగపడే పని నిమ్మితం వినియోగించు కోవాలని. అన్నారు ఈ కార్యక్రమం లో...

మండల తాసిల్దార్. వేణుగోపాల్. మండల అభివృద్ధి అధికారి. రాంబాబు. సచివాలయం సిబంది. స్థానిక పంచాయతీ. ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం



ములగాడ (విజయభాను న్యూస్ ): పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 61 వ వార్డు వెంకన్నపాలెంలో పైలెట్ వాటర్ స్కీమ్ ను వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధ సోమవారం ప్రారంభించారు. స్థానికులు మంచి నీటి కొరత సమస్యను తమ దృష్టికి తీసుకు రావడంతో పశ్చిమ నియోజక వర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మళ్లా విజయప్రసాద్ సహకారం తో అధికారుల చొరవ తో సమస్యను పరిష్కరిం చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమమునకు వాటర్ సప్లై ఎ ఇ కనకరాజు, వైకాపా నాయకులు వాసు, చట్టి నూకరాజు, ప్రకాష్ యాదవ్, వెంకన్నపాలెం గ్రామ ప్రజలు, పారిశ్రామిక ప్రాంత 5వార్డుల వైకాపా ఇంఛార్జ్ దాడిసత్యనారాయణ పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో మిగిలిన వారికి పట్టాలు ఇవ్వండి

## స్పందనలో ఫిర్యాదు చేసిన వైస్ సర్పంచ్ వెన్నెల



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో జగనన్న పేదలుఅందరికీ ఇండ్లు పథకంలో 15-6-2020వరుకు గ్రామసభ ద్వారా లబ్దిదారులును ఎంపిక చేసి 101మంది లబ్దిదారులుకు ఇండ్లు పట్టాలు మంజూరు చేసామనీ వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నలసన్యాశిరావు తెలిపారు.మిగిలిన 7గురుకి పట్టాలు ఇవ్వలేదు అని తెలిపారు.వీరికి ఇండ్లు స్ధలాలు వెంటనే మంజూరు చేయాలానీ కోరుతూ సోమవారము స్పందనలో జెసికి మరియు డిఅర్ ఒకి వినతి పత్రం అందజేసారు. అలాగే ఈ లేఅవుట్ లో సుమారు90శాతం పైగా ఇండ్లు నిర్మాణాలు పూర్తిచేయబడి ఇండ్లులో దిగారు అన్నారు. వీరు అందరికీ మౌళిక సదుపాయాలు కల్పించాలానీ వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నెల సన్యాశిరావు ఈసందర్భంగా అధికారులను కోరారు.

# ముస్లింలకు రుణపడి ఉంటా : - ఎమ్మెల్యే వాసుపల్లి

## ఈద్ మిలాప్ ముస్లిమ్స్ ప్రోగ్రాంలో పాల్గొని

## మహమ్మద్ గ్రేటెస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధిలో దొండపర్తి సమీ పంలో సింకా గ్రాండ్ లో "ఈద్ మిలాప్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిన్నతనం నుండి తనతో ముడిపడిన ముస్లిం లంటే భక్తి, భయం, ప్రేమ ఉన్నాయనీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎదిగానంటే మావాడు అంటూ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ముస్లిం లందరికీ రుణపడి ఉన్నానన్నారు. ముస్లిం ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలు డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ ఒక్క పేద ముస్లిం కూడా సొంత ప్రయోజనాల కోసం అడగలేదని, దానికి ఒకే ఒక్క కారణం 'అల్లా'వెనుక ఉన్నారనే నమ్మకంతోనే కష్టంతో జీవిస్తున్నారని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ మహమ్మద్ గ్రేటెస్ట్ పుస్తకాన్ని ఎమ్మెల్యేతో కలిసి ఆవిష్కరించారు. వైస్సార్సీపీ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి...

39 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, 54వార్డ్ కార్పొరేటర్ బర్కత్ అలీ, మహమ్మద్ ఇమ్రాన్, ఫరూఖీ, సభ్నం అఫ్రోజ్, స్టేట్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ లు సబిరా బేగం, నౌషాద్ ఆలీ, వందల సంఖ్య లో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లాలో కాపులకు అత్యధిక ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

## - కేటాయించిన పార్టీకే తమ మద్దతు - కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో కాపులకు అత్యధిక సీట్లు కేటాయించాలని కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణయ్య డిమాండ్ చేశారు. సోమవారం దసపల్లా హెూటల్‌లో కాపు సంఘం ముఖ్యనేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ తాము ఏ పార్టీని విమర్శించబోమని, అయితే జనాభా ప్రాతిపదికన కాపులకు అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నాలుగు సీట్లు కేటాయించగా, నాలుగింట విజయం సాధించామన్నారు. ఆ తరువాత టీడీపీ, తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ సామాజిక వర్గానికి కేటాయించిన అన్ని సీట్లు గెలుపించుకుంటూ వస్తున్నామన్నారు. భీమిలి, పెందుర్తి, గాజువాక, ఉత్తరం ఇలా అనేక నియోజకవర్గాల్లో 40శాతానికి పైగా కాపులు ఉన్నారన్నారు. ఇక జిల్లాలో చోడవరం, మాడుగుల, అనకాపల్లి, యలమంచిలితో పాటు పలు నియోజకవర్గాల్లో కాపులకు అత్యధిక శాతం ఓటింగ్ ఉందన్నారు. తక్కువ జనాభా ఉన్న సామాజిక వర్గాలకు ఎక్కువ సీట్లు కేటాయిస్తున్నారని, ఇక మీదట కాపు సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులకు సంబంధించి కాపులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కాపు, తూర్పు కాపు తామంతా ఒక్కటేనని, తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవన్నారు. తాము కేవలం తమ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధా న్య త ని వ్వా ల ని కోరుతున్నామన్నారు. సంఘం కార్యదర్శి బొండా అప్పారావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో యువతీ, యువకులతో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు కాపులను ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నాయని, ఇకపై అలా కాకుండా కాపులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. విశాఖ జిల్లాలో అత్యధిక నియోజకవర్గాల్లో 40 శాతం వరకూ కాపు ఓటర్లు ఉన్నారని, వారికి కాకుండా కేవలం ఐదు నుంచి పదిశాతం ఓటు బ్యాంక్ ఉన్న వారికి అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు కేటాయించడం సరికాదని, ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

కాపు సంఘం నాయకులు కంపర సత్తి బాబు మాట్లడుతూ కాపుల ప్రాదాన్య తపెంచాలన్నారు. జనాభా పరిశీలన జరిపి పార్టీ లు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గేదెల మురళీకృష్ణ, గాజు వాక నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరావు, పెందుర్తి నాయకులు మురిపిండి సన్యాసిరావు, శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు కంపర కోటేశ్వరరావు, కంచరపాలెం కొండ బాబు, నాయకులు భవానీ శంకర్,వెలంశెట్టి శ్రీనివాసరావు, జీ. సుబ్రమణ్యం, ముక్కా శివాజి, గొల్కొండ శ్రీనివాసరావు, అక్కిరెడ్డి నాగరాజు దవల మోహన్, సాలాపు రమణ తదితరులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీలలో కరాటే పోటీలు



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణంలో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జూలై 14, 15 తేదీలలో రెండవ సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే పోటీలు నిర్వహిస్తున్నట్లు వైసీపీ యువ నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త కాండ్రేగుల శ్రీరామ్ తెలిపారు. స్దానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కరాటే పోటీల బ్రోచర్లను విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిఆర్ కప్ పేరుతో ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రీడలు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుతతాల ద్వారా విజయాలు సాదించిన క్రీడాకారులు పట్టణంలో ఎంతో మంది ఉన్నారని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనే వివిధ జిల్లాలకు చెందిన 800 మంది క్రీడాకారులు అవసరమైన భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. జూలై 3న వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఫ్రదాన కార్యదర్సి దాడి వీరభద్రరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ నాయుడు, కోరిబిల్లి పరి, సుబ్రమణ్యం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రజలు క్రీడాకారులు విజయవంతం చేయాలని కోరారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రాంతీయ భాషలకు అన్యాయం

అఖిల భారత స్థాయి అధికారులుగా ప్రజాసేవ చేయడానికి మార్గం సివిల్ సర్వీస్ పరీక్షలు. వాటిలో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంతోమంది అభ్యర్థులు కలలు కంటుంటారు. అందుకోసం అహో రాత్రాలు శ్రమిస్తారు. జూన్ అయిదున యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీస్ ప్రాథమిక పరీక్ష (ప్రిలిమ్స్)ను నిర్వహించనుంది. మొదటి నుంచీ ప్రాథమిక పరీక్షను కేవలం ఆంగ్లం, హిందీ భాషల్లోనే జరుపు తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాదితో పాటు పలు ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల అభ్యర్థులు సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రాంతీయ భాషల్లో చదువుకొని హిందీ, ఆంగ్లంపై సరైన పట్టులేని అభ్యర్థులు నష్టపోతున్నారు. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో 22 భాషలను అధికారికంగా గుర్తించారు. అఖిల భారత స్థాయి అధికారుల ఎంపికలో తొలి మెట్టు అయిన సివిల్స్ ప్రిలిమ్స్‌ను కేవలం ఆంగ్లం, హిందీలలోనే నిర్వహించడం ప్రాంతీయ భాషలపట్ల దుర్విచక్షణే! ఉద్యోగ, ఉపాధి విషయాల్లో ఎలాంటి దుర్విచక్షణా ఉండకూడదని రాజ్యాంగంలోని 16వ అధికరణ చెబుతోంది. సివిల్స్ ప్రిలిమ్స్ విషయంలో యూపీఎస్సీ, కేంద్రం తీరు- ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగి, ప్రాచీన హోదా పొందిన తెలుగు, కన్నడం, తమిళం, మలయాళం, ఒడియా వంటి భాషల్లోనూ సివిల్స్ ప్రాథమిక పరీక్షను నిర్వహించకపోవడం సరైనదికాదు. పేద పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుతారు. ఇటీవలి కాలంలో సర్కారు బడుల్లోనూ ఆంగ్లంలో విద్యాబోధన ప్రారంభమైంది. నిన్నమొన్నటిదాకా దాదాపు అన్ని పాఠశాలల్లో ప్రాంతీయ భాషల్లోనే బోధన సాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్లంపై సరైన పట్టు ఉన్నవారు చాలా తక్కువగానే కనిపిస్తారు. ఈ నేపథ్యంలో సివిల్స్ ప్రాథమిక పరీక్షను కేవలం ఆంగ్లం, హిందీలలోనే నిర్వహించడం- అలాంటి వారి పట్ల అన్యాయమే.

సివిల్స్ ప్రధాన పరీక్ష (మెయిన్స్) రాయడానికి రాజ్యాంగం గుర్తించిన భాషల్లో ఏదో ఒకటి ఎంచుకోవడానికి అవకాశం ఉంది. అలాంటప్పుడు ప్రాథమిక పరీక్షను ప్రాంతీయ భాషల్లో ఎందుకు నిర్వహించకూడదన్న సందేహం తలెత్తుతుంది. మరోవైపు మెయిన్స్ పరీక్షలను ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం ఉన్నా, సరైన పాఠ్య సామగ్రి అందుబాటులో లేదు. అందువల్ల అతి తక్కువ మంది మాత్రమే ప్రాంతీయ భాషల్లో మెయిన్స్‌కు హాజరవుతున్నారు. యూపీఎస్సీ లెక్కల ప్రకారం 2020లో తెలుగులో మెయిన్స్ వ్యాసం, జనరల్ స్టడీస్ పరీక్షలను రాసినవారు నలుగురు మాత్రమే. తమిళం అభ్యర్థులు 25 మంది కనిపిస్తారు. గుజరాతీ, మరాఠీలో 40 మందికి పైగా ప్రాంతీయ భాషను ఎంచుకున్నారు.

ప్రిలిమ్స్ ప్రాథమిక పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించేలా చూడాలని అభ్యర్థులు యూపీఎస్సీ, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నా సరైన స్పందన ఉండటంలేదు. ఈ విషయంలో తమిళనాడు ప్రజాప్రతినిధుల చొరవ మెచ్చు కోదగినది. సివిల్స్ అభ్యర్థుల కోసం పలుమార్లు అసెంబ్లీ, పార్లమెంటులో వారు గళం వినిపించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు సైతం ఈ విషయంలో స్పందించాలి. ప్రసార మాధ్యమాల్లోనూ దానిపై విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఆయా రాష్ట్రాల నుంచి అఖిల భారత స్థాయి అధికారులుగా అనేక మంది ప్రతిభావంతులు ఎదగడానికి ఆస్కారం ఉంది. అలాంటి వారికి సివిల్స్ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. వారికోసం అవసరమైన శిక్షణా సంస్థలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలి. ప్రాంతీయ భాషల్లో నాణ్యమైన పాఠ్య సామగ్రిని అందు బాటులోకి తేవడమూ అత్యంత కీలకం. కేవలం యూపీఎస్సీనే కాకుండా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) తదితర పరీక్షలనూ ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి. ఉపాధి, ఉద్యోగం పొందడంలో ప్రాంతీయ భాష ఎన్నటికీ అవరోధం కాకూడదని రాజ్యాంగం చెబుతోంది. ఆ అంశాన్ని గుర్తించి స్థానిక భాషల్లో పోటీ పరీక్షలను నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరం ఉంది.



శ్రీకాకుళం జిల్లాలో అమ్మఒడి 3 వ విడత పంపిణీ కార్యక్రమంనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అయన సతీమణి వాణమ్మ,తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ (నాని) మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు.



శ్రీకాకుళం జిల్లా కోడి రామమూర్తి స్టేడియంలో సోమవారం జరిగిన జగనన్న అమ్మవడి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినకి బోకే తో స్వాగతం పలికిన యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు.

# విమ్స్ లో వైద్యుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

ఆరిలోవ (విజయభాను న్యూస్) :

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సూచనలతో విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు 32 వైద్యుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ స్పెషాలిటీ విభాగలు న్యూరో సర్జరీ -03, న్యూరాలజీ -02, పల్మనాలజీ 02, ఆర్థోపెడిక్స్-02 , జనరల్ మెడిసిన్-04, ప్లాస్టిక్ సర్జరీ-02, సర్జికల్ గ్యాస్ట్రాలజీ-01, మెడికల్ గ్యాస్ట్రాలజీ-02, సర్జికల్ ఆంకాలజీ-02, మెడికల్ ఆంకాలజీ-02, ఎండోక్రినాలజీ-02 కార్డియాలజీ-03, అనస్తీసియా-03, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మెడికల్-02 విభాగాలలో పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ 32 అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టులు భర్తీ రూల్ ఆఫ్ రిజర్వేషన్లు కి సంబంధం లేకుండా అన్ని పోస్టులు ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

అభ్యర్థుల నుంచి ఈ నెల 30 వ తేదీ వరకు విమ్స్ ఆస్పత్రిలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులను పరిశీలించి జూలై 2వ తేదీ న మెరిట్ లిస్టు, 3వ తేదీన ఫిర్యాదుల స్వీకరణ, 4వ తేదీన ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాల కోసం www.vimsvskp.com వెబ్ సైట్ నందు సందర్శించాలని కోరారు.



జగనన్న అమ్మ వడి మూడవ విడత కార్యక్రమం లో భాగంగా శ్రీకాకుళం విచ్చేసిన ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్.




సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న పోలాకి జెడ్పిటిసి, నరసన్న పేట నియోజకవర్గ యువ నాయకుడు ధర్మాన కృష్ణ చైతన్య (చిన్నబాబు).

## సీఎం జగన్‌ను కలిసిన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు ఉన్నారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రతి ఇంటికి జగనన్న అండగా నిలిచారని.. ప్రజల్లోకి సంక్షేమ పథకాలు వెళ్లాయి అనడానికి ఆత్మకూరు ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రచారం సందర్భంగా గడప గడపకి వెళ్లినపుడు స్పష్టంగా కనిపించిందని.. అందుకే ఇంత పెద్ద మెజార్టీతో ప్రజలు ఆదరించారన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనుల గురించి సీఎం చర్చించారన్నారు. పారిశ్రామిక ప్రగతి పై దృష్టి పెడుతున్నానని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జులైలో అన్న గౌతమ్ రెడ్డి పేరుపై ఉన్న సంగం బ్యారేజినీ సీఎం ప్రారంభిస్తారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు.

## మళ్లీ ఓడిపోతనని అయ్యన్న ఫ్రెస్టేషన్

**- నర్సీపట్నంలో మా ఎమ్మెల్యే గణేశ్ సరిపోరా ఎవరో ఎందుకు**
**- అయ్యన్న అక్కడ ముందు తెల్చుకో నీబతుకేంటో**
**- బుచ్చియ్య చౌదరి ఎవడో ఉస్కో అంటే మొరగడం తప్ప సొంత వ్యక్తిత్వం లేదు**
**- ట్విట్టర్ లో ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి.**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): టిడిపి నేత అయ్యన్నపాత్రుడు మూడేళ్ల క్రితం 23 వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు రాజకీయంగా పుంజుకున్నది లేదని రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ట్విట్టర్ సోమవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. అయ్యన్నపాత్రుడికి వచ్చే ఎన్నికల్లో అంతకంటే ఘోరమైన పరాజయం తప్పదని అర్థమవబట్టే ఫ్రస్టేషన్లో వైఎస్ఆర్ సిపి నేతలపై పిచ్చి కూతలు కూస్తున్నాడని మండిపడ్డారు.నర్సీపట్నంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో నీ మీద గెలిచిన మా ఎమ్మెల్యే గణేశ్ సరిపోడా, ఎవరో ఎందుకు? అక్కడే తేల్చుకో నీ బతుకేంటో అని అయ్యన్నకు సవాల్ విసిరారు. టిడిపి నేత గోరంట్ల బుచ్చియ్య చౌదరి ఎవడో ఉస్కో అంటే మొరగడం తప్ప సొంత వ్యక్తిత్వం లేదని ఆయన మండిపడ్డారు.నిన్ను ఎన్టీఆర్ చేరదీస్తే, వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు బూట్లు నాకుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లో కుల మీడియా యాంకర్లు, యజమాన్లు సౌత్ ఇండియా విడిపోవాలని కుట్రలు చేస్తుంటే కేంద్ర హోం శాఖ ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తమ వాడిని కాకుండా ఆదివాసిని రాష్ట్రపతిగా ఎలా చేస్తారని విషం చిమ్మారని, దేశం తునకలు అవుతుందని వార్నింగులిచ్చారని, దీనికంటే దేశద్రోహం ఏముంటుందని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్.ఐ.ఎ)నిద్రపోతోందా? అని ప్రశ్నించారు.

# మహిమాన్వితం... శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాక తీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తే శ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామే శ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికేశ్వరుడు, శ్రీమహా నందీశ్వరుడు, శ్రీఅమరావ తీశ్వరుడు, శ్రీకాశీ పతీ శ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మిం చడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

చరిత్రకు నిలువుటద్దం గడికోట

### సంకీర్తన

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.

మహత్యం..త్రివృక్షం...:


ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

ఆలయ చరిత్ర...

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబు తుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



# విశాఖ కు చేరుకున్న మాదిగల సంగ్రామ పాదయాత్ర

## బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని అడ్డుకుంటాం - ఎమ్మార్పీఎస్




సబ్బవరం (విజయభాను న్యూస్) : ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ లక్ష్యసాధన కై ఈ నెల 3న శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాదయాత్ర నేటికి 24వ రోజు పెందుర్తి కి చేరుకుందని పెందుర్తి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గొటివాడ సామ్రాట్ కుమార్ తెలిపారు. ఈయాత్ర ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రారంభించారన్నారు.ఈ యాత్ర ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ సారద్యం లో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ప్రజలను చైతన్యం చేస్తూ 3 నెలలు పాటు కొనసాగే ఈ యాత్ర 88 నియోజకవర్గాలను కలుపుకుంటూ అమరావతి కి చేరను ందన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్.సి ఏబీసీడీ వర్గీకరణ కు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షం లో ఉన్నప్పుడు బిజెపి ప్రభుత్వం తాము అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పిందని, నేటికి బిజెపి అధికారం లోకి వచ్చి 8 ఏళ్ళు గడుస్తున్నప్పటికి వర్గీకరణ విషయం లో ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా మాదిగలను మోసం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. భవిష్యత్ లో బిజెపి విధానాలు ఇలాగే కొనసాగితే 2024 ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.జులై 2,3 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగే బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశానికి ముందే వర్గీకరణ విషయం లో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని చేయకుంటే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని లక్ష మంది మాదిగ లతో మహా సంగ్రామ ధర్నా కు పిలుపునిచ్చి అడ్డుకుంటామని హెచ్చరించారు. అలాగే జులై 2న సడక్ బంద్ కు పిలుపు నిస్తున్నట్టు తెలిపారు. ఈ బంద్ లో భాగంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీస్ పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి గోటివాడ సామ్రాట్ కుమార్, అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీస్ ప్రచార కమిటీ సభ్యులు కొమ్ము జగదీశ్, మారేడుబుడి కోటి, నిమిడితల్లి చిన్నారావు, హనుమంతరావు, ఎస్.అనీల్ కుమార్, కృపానందరావు, టేకేటి లక్ష్మణ్, టి.వెంకటరమణ,ఇండుగు బిల్లి శివ,నర్సింహామూర్తి, కోటేశ్వరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినో త్సవం సందర్భంగా భీమిలి బీచ్ రోడ్డులో మాదకద్రవ్యాల వినియోగం నకు వ్యతి రేకంగా ఎస్ఈబి సి.ఐ రామకృష్ణ, భీమిలి సిఐ లక్ష్మణ మూర్తి ఆద్వర్యంలో యువ కులు, ప్రజలతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఈబీ సి.ఐ రామకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వలన జీవితాలు నాశనం అవుతుందనీ,అందువల్ల మత్తు పదార్థాలుకు దూరంగా ఉండాలని అన్నారు. సి.ఐ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవిం చేవారి అనారోగ్యం పాలవుతారనీ చెప్పారు. అనంతరం విద్యా ర్థులు మత్తు పదార్థాలు వద్దు,ఆరోగ్యమే ముద్దు అనే నినాదాలు చేసారు. ఈ కార్య క్రమంలో ఎస్.ఐ డి.పద్మావతి, సంతోష్, రాంబాబు, ఎస్ ఈ బి సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరకు శాసనసభ్యులు చెట్టిఫాల్గుణ అనంతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన
## తెలుగుదేశం పార్టీ నేతలు, శాసనసభ్యులు పై చర్యలు తీసుకొనే వరకు చట్టపరంగా పోరాడుతాం
## యస్సీ యస్టీ కమిషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం

అనంతగిరి (విజయభాను న్యూస్) : మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ మీద చర్యలు తీసుకోవాలని ఆనంతగిరి పోలీస్ స్టేషన్ లో ఏయస్ ఐ, కు ఫిర్యాదు చేసిన రాష్ట్ర యస్సీ యస్టీ కమీషన్ మాజీ సభ్యులు, అరకు నియోజకవర్గ యువనేత సివేరి అబ్రహంలి...హుకుంపేట మండలం కామయ్యపేట పంచాయతీలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒక మహిళ అడిగిన ప్రశ్నకు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గారి వల్లే అభివృద్ధి అగిపోయిందని,అతను శనిశ్వరుడు కనిపిస్తే నరకండి చంపండి అన్న వ్యాఖ్యలను అబ్రహం తప్పుపట్టారు... ఈ సందర్భంగా సివేరి అబ్రహం మాట్లాడుతూ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉ వాళ్ళ నుండి తప్పించుకోవడం కోసం మా అధినేత చంద్రబాబు నాయుడు గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం, శాసనసబ్యులకు తగునా. శాసనసబ్యులు నియోజకవర్గంలో ఏమైనా అభివృద్ధి చేసి ఉంటే శాసన సభ్యులు ప్రజలకు సమాదానం చెప్పాలి. అంతేగాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే పాల్గుణ చంద్రబాబు నాయుడు గారికి క్షమాపణ చెప్పేవరకు చట్టపరంగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు,టీడీపీ సీనియర్ నేతలు జోగులు, సమర్థి దొన్ను, ధయానిధి, సార దొన్ను, బిడ్డ లక్ష్మణ్,చిరంజీవి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ పై అనంతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

# గంజాయి పట్టివేత

భీమునిపట్నం (విజయభాను న్యూస్): తగరపువలసలో 2.83 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు భీమిలి పోలీసులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, జూలాపుట్ కు చెందిన గౌరు రాజేష్(33) తగరపువలస పద్మ శాలి సేవాసంఘం వీధిలో నివాసం ఉంటు న్నాడు.

కాగా ఈనెల 25 న రాజేష్ అదేవీధిలో గంజాయి అమ్ముతుండగా టాస్కోఫోర్స్ ఎస్.ఐ, భీమిలీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ సంతోష్ ,టాస్కోఫోర్స్ సిబ్బంది అతని వద్దవున్న గంజాయి పట్టు కోవడమే కాకుండా, అతడి వద్ద ఉన్న 2.83 కేజీల గంజాయి, సెల్ ఫోన్, వేవింగ్ మిషన్ స్వాధీనంచేసుకుని, నిందుతుడిని రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

భీమునిపట్నం సి.ఐ కె లక్ష్మణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యలు పరిష్కారం కానీ సమావేశాలు ఎందుకు?

## అధికారులను, ప్రజా ప్రతినిధులు నిలదీత



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సమస్యలు పరిష్కారం కానీ సమావేశాలు ఎందుకని అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీశారు. సోమవారం మండల కార్యాలయంలో ఎంపీపీ కోన సంధ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు . మండల కో ఆప్షన్ సభ్యులు చేపల శ్రీరాములు మాట్లాడుతూ పూడిమడక ఏపిఐఐసి ప్యాకేజీ సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు . అలాగే కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని నిలదీశారు. జగనన్న కాలానికి నీటి సౌకర్యం లేక లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కో జెడ్పిటిసి నర్మాల కుమార్ , ఎంపిడివో నిర్మలాదేవి , తహశీల్దార్ రాంబాయి, ఆయా గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు మోపిదేవిని కలిసిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖ దస్పాల్లా హెూటల్లో సోమవారము మాజీ మంత్రివర్యులు ,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరావును వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము మండలములో గల పలు సమస్యలు గురించి అయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అయనతో పాటు పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు (జూనియర్) తథితర్లు పాల్గొన్నారు.

## మూడు నెలల నుంచి
# పినకోట జీసిసి డిపో నుంచి బియ్యం ఇవ్వడం లేదు
## మాకు బియ్యం ఇప్పించండి



అనంతగిరి (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయితీ కొండ శిఖర గ్రామాలైన బోనురు. చిడిమెట్ల. గడ్డి బంధ మూడు గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజనుల మేము మా గ్రామాలనుండి పినకోట డిపో కి వెళ్లాలంటే 8 కిలోమీటర్ల దూరం కాలు నడకన వెళ్ళవలసి వస్తుంది మూడు నెలల నుంచి తిరుగుతున్నాము బియ్యం రాలేదని చెబుతున్నారు. ఇంకెన్నాళ్లు మాకు బియ్యం గురించి ఇబ్బందులు,

పినకోట పంచాయతీ డిపో కి సంబంధించిన 10వ వార్డు లో ఉన్నటువంటి గ్రామాలు బోనూరు. చీదిమెట్టు. గడ్డిబంద. ఈ మూడు గ్రామాల కు కలపి మొత్తం 75 కుట్టుంబలకు 75 రేషన్ కార్డులకు మూడు నెలలు కు సంబాడిచిన డబ్బుల రైస్. ఫ్రీ రైస్ రెండు ఇవ్వలేదు మాకు రైస్ ఎందుకు ఎవ్వలేదని సేల్స్ మాన్ ని అడిగితే పై అధికారుల నుండి నుండి బియ్యం పంపించలేదు. మరియు గోదాం నుండి స్టాకు ఇవ్వలేదు. నేను ఎక్కడినుంచి ఇస్తానని సేల్స్ మెన్ సమాధానం చెబుతున్నారని ,దయచేసి మాకు బియ్యం ఇప్పించవలసిందిగా సన్యాసిరావు,పాండవుల బుచ్చన్న, కోరుతున్నారు.

# రాజకీయాలలో హుందాగా ఉండాలి

## తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షు రాలు వంగలపూడి అనిత పై వైసీపీ మహిళా నాయకు రాలు రోజా రాణి చేసిన విమర్శలు అర్థరహితం అని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్య క్షురాలు కురిమిన లీలావతి ఖండించారు. ఆమె నివాసం లో సోమవారం మాట్లా డుతూ రాజకీయాలలో హుందాగా ఉండాలి తప్పా అధికారం ఎప్పుడూ ఒకే పక్షంలో ఉండదని ఆ విషయం తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు మనం ఏమిటో తెలుసు కోవాలని అదే విధంగా వ్యక్తిగత విమర్శలు ఎంత మాత్రం తగదు అని, అన్నారు.

ఆమె అధికారపక్షం అని తమ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించ రాదని చెప్పడం సిగ్గు చేటు అని అన్నారు రాజకీయాల్లో విలువలు పాటించిన వారు ఎప్పటికీ గుర్తు ఉంటారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ లోపాలు క్షేత్ర స్థాయి లో ప్రచారం చేస్తామని అన్నారు.

# అగ్నిపథ్ పధకాన్ని కేంద్రం వెనక్కు తీసుకోవాలి

## రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్జి పర్తి శ్రీనివాస రావు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విశాఖ నగర దక్షణ మరియు తూర్పు నియోజకవర్గ ఆధ్వర్యంలో కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం,ప్రధాని మోడీ చేపట్టే అగ్నిపథ్ పై మా అగ్రనేత రాహుల్ గాంధీ గారు ఆదేశాలు,మా పీసీసీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ గారు పిలుపు మేరకు దేశంలో, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు సత్యాగ్రహ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు,పిలుపు మేరకు ఈ రోజు సత్యాగ్రహ కార్యక్రమం జివియంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అగ్నిపథ్ విధానం మంచిది కాదని, సైనిక నియామకాలు పాతపద్ధతిలో జరగాలి, సుమారు ఒక లక్ష యాబై వేల ఆర్మీ లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు తక్షణమే పాత పద్దతిలో నియామకాలు చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం,సీఎం జగన్ మోహన్ రెడ్డి దీనిపై నోరు విప్పాలి అని అన్నారు. ఏఐసిసి& పిసిసి పిలుపు మేరక విశాఖ నగరం దక్షణ మరియు తూర్పు నియజకవర్గం ల అధ్వారం లో గాంధీ విగ్రహం వద్ద సత్య గ్రహ దీక్షలు చేపట్టారు ఈ కార్యక్రమం లో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీని వాస్ రావు సిటీ మహిళ అధ్యక్షరాలు సునందా దేవి స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస రావు బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మూల వెంకటరావు ఏఐసీసీ సేవాదళ్ సెక్రటరీ బమ్మిడి గంగాధర్ సిటీ బీసీ సెల్ సీటీ అధ్యక్షులు జగన్ ఎస్ సి సెల్ సిటీ అధ్యక్షులు కస్తూరి వెంకటరావు లాయర్ శ్రీనివాస్, అప్పారావు ,వరాలమ్మ , రామకృష్ణ, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మ ఒడిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

## 1వ వార్డు కార్పోరేటర్ అక్రమాని పద్మావతి రామునాయుడు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా బహిరంగ సభలో అమ్మ ఒడి మూడవ విడత బటన్ నొక్కి ప్రారంభించిన నేపధ్యంలో స్థానిక పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో 1వ వార్డు కార్పోరేటర్ అక్రమాని పద్మావతి రాము నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని టి.వి ద్వారా విద్యార్థులు తల్లితండ్రులకు చూపించారు. అనంతరం కార్పోరేటర్ పద్మావతి నాయుడు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి ద్వారా ఎందరో తల్లులకు మంచి అవకాశం కల్పించారనీ, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల శ్రీదేవి,ఎపిసిఎస్ చైర్మన్ రామునాయుడు,మైలపిల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## దేశపాత్రునిపాలేంలో మొక్కలు పంపిణీ



పరవాడ : విశాఖ స్టీల్ ప్లాంట్ వారి సహాయ సహకారాలతో 79 వ వార్డ్ పరిధి దేశపాత్రునిపాలెం లో మామిడి ,జామ ,మరియు సపోటా, మొక్కలు పంపిణీ కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ శ్రీ బి కె మహంతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతుశ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం చాలా సంతోషం అని దీని వలన కాలుష్యం నియంత్రణ జరుగుతుందని అందరూ జాగ్రత్తగా తీసుకువెళ్లిన మొక్కలను రోజు నీళ్లు పోసి పెంచాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో శ్రీ లకర ,చంద్రశేఖర రావు,ఎజగదీష్ , శ్రీనాగభూషణం దేశపాత్రునిపాలెం, జాజుల వాని పాలెం ,ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు.

# పోరాటలతోనే అన్ని సాధించుకుందాం

## అనంతగిరి జెడ్పీటీసీ ధీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయతీ మారు మూల ఒనుకొండ గ్రామంలో సిపిఎం పార్టీ ఆద్వర్యంలో అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు వారి బృందం పర్యటన ఈసందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి. గంగరాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లిపల్లి. సుభద్ర సహకారంతో 1.20 ఒక్క కోటి ఇరవై లక్షలు మంజూరైన రోడ్డు నిమిత్తం ఒనుకొండ, బురదగుమ్మి,మూలగుమ్మి,కటికి మామిడి, నేలపాలేం, మెట్టువలస గ్రామాల్లో పర్యటించి ఒనుకొండ గ్రామంలో సమావేశం నిర్వహించి చెప్పడం జరిగింది. ఇంటింటా తిరిగి జనం కోసం మనం ఇంటింటా సిపిఎం సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

మంచి నీరు, పోడుభూములకు పట్టాలకు ధరఖాస్తులు పెట్టలని, మంజూరైన రోడ్డు త్వరతగతిన పనులు చేప్పటి రోడ్డు నిర్మించెల చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హమ్మీ ఇవ్వడం జరిగింది. మెట్టువలస గ్రామం నుండి ఒనుకొండ గ్రామం వరకు130 కరెంటు స్దంబాలు 10 కిల్లోమీటర్ల దూరం మొసి గోతులు తవ్వి స్దంబాలు నిలబెట్టి కరెంటు వైర్లు లాగి పనిచేసిన ఒనుకొండ గ్రామస్తులకు సంవత్సరం గడుస్తున్నా కూలీ చెల్లించలేదు పని చేసిన కూలీలకు బట్వాడా చెయలని సి.ఎమ్.డి దృష్టికి తీసుకుని వెళ్లి పిర్యాదు చెయడం జరుగుతుంది. వెంటనే చెల్లించలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో కిల్లో మోస్య టోకురు సర్పంచ్ సిపిఎం మండల కార్యదర్శి సోమేల. నాగులు, సివేరి. కొండలరావు వెంగడ. మాజి సర్పంచ్ గిరిజన సంఘం మండల కార్యదర్శి జన్ని. సుబ్బారావు సిపిఎం నాయకులు గెమ్మేల. దేవన్న, వంతల. బుద్రయ్య, జన్ని. భీమన్న, జన్ని.సుబ్బారావు, గ్రామస్తులుగెమ్మేల. దేముడు, చింత.దేముడు, చిన్న య్యదొర,గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



# అద్భుతం - అమోఘం పిపీలకం నాటిక

## బాలల నట శిక్షణా శిబిరం విజయవంతం







విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రంగసాయి నాటక సంఘం, నవరస థియేటర్ ఆర్ట్స్ సంయుక్తంగా బాలల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 21 రోజుల నట శిక్షణా శిబిరం ముగింపు వేడుక ఘనంగా జరిగింది. లిపిపీలకంలి సందేశాత్మక నాటికతో పండుగ వాతావరణంలా సాగింది టి.ఎస్.ఆర్. కాంప్లెక్స్ లోని రంగసాయి నాటక గ్రంథాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా 21 రోజుల నటశిక్షణలో నేర్చుకుని బాలబాలికలు ప్రదర్శించిన తీరు నాటకరంగ ప్రముఖులనే ఆలోచింపచేసింది. ఈ ఆలోచన చేసిన బాదంగీర్ సాయిని నట శిక్షణ ఇచ్చిన నవరస మూర్తిని అందరూ అభినందించారు. అతిథి గా విచ్చేసిన దర్శకుడు, విమర్శకుడు బొబ్బా ధవళేశ్వర రావు మాట్లాడుతూ ఇటువంటి నట శిక్షణా శిబిరాలు చాలా అవసరం అని పిల్లలు, నాటిక ప్రదర్శించిన విధానం ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యానని అన్నారు. నాటక రచయిత కె.జి. వేణు మాట్లాడుతూ శిక్షణ పొందిన బాలబాలికలు చేసిన నటన చాలా బాగుందని ప్రతి ఒక్కరూ పాత్రలో జీవించారని కొనియాడారు. మరొక అతిథి జి.బి. సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 60 మంది పిల్లలు ఈ నటశిక్షణకు క్రమశిక్షణతో 21 రోజుల రావడం నేర్చుకోవడమే కాకుండా కేవలం మూడు రోజులలో ఈ నాటిక నేర్చుకుని ప్రదర్శించిన తీరు తిరిగి నాటక రంగానికి మంచిరోజులు వచ్చాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నటుడు, వ్యాఖ్యాత వర్రె నాంచారయ్య మాట్లాడుతూ నిరంతరం నాటకం కోసమే మాట్లాడుతూ, తపిస్తూ నాటకం కోసం ఇంకా ఏదో చెయ్యాలని అనుకొనే బాదంగీర్ సాయి కి నిజంగా ఈ రోజు జరిగిన ఈ నాటిక చాలా తృప్తి నిచ్చి ఉంటుందని తన ఆశాభావాన్ని తెలిపారు. ఇక సీనియర్ జర్నలిస్టు, రచయిత, ఏ.ఆర్. జోగారావు తనదైన శైలిలో మాట్లాడుతూ నా జీవితంలో ఎన్నో నాటకాలను చూసానని కాని ఈ పిల్లలు చాలా బాగా చేసారని వీరిని ప్రోత్సహించిన తల్లితండ్రులను నటశిక్షకులను అభినందించి ఈ సమాజానికి నాటక ప్రయోజనం ఏమిటో తెలియజేశారు. ఇక రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకుడు ఈ నటశిక్షణ ఆలోచన చేసిన బాదంగీర్ సాయి స్పందిస్తూ ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉందని ఇంతమంది పిల్లలు రావడం తిరిగి నాటక రంగానికి శుభసూచకమని నవరస మూర్తి ఎంతో కష్టపడి శిక్షణ ఇచ్చిన విధానం వర్ణణాతీతం అని అన్నారు.

అలాగే ఈరోజు ఇటువంటి కార్య క్రమాలు ఇక్కడ ఈ ప్రాంగణం లో చేస్తున్నాం అంటే అదంతా గత జి.వి.యం.సి. కమీషనర్ శ్రీమతి సృజన, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జి. బలరామయ్య, మరియు జి.వి.యం.సి. ఉన్నతాధికారుల పుణ్యం మని, నా చివరి శ్వాస వరకూ నాటకరంగంలోనే ఉంటాని అన్నారు.

**నాటకం :** మనిషి ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? ఎలా మాట్లాడాలి? ఎలా మాట్లాడకూడదు? ఎలా జీవించాలి? ఎలా జీవించకూడదు అంటూ తనదైన శైలిలో వివరించారు. నవరస మూర్తి మాట్లాడుతూ నాటకం సమాజానికి అతి దగ్గరగా ఉండే ఓ అద్భుతమైన ప్రక్రియని ఇటువంటి అంశంలో మేమంతా ఉండటం మా పూర్వజన్మ సుకృతం అని అసలు నాటకం గొప్పతనం ఏంటంటే సమాజంలో మనం ఏ విధంగా నడుచుకోవాలి, ఇలా ఎన్నో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలను అందిస్తుందని, బాలల్లో సృజనాత్మక వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు నాటకం ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

గడచిన దశాబ్ద కాలంగా బాలల కోసం పలు శిక్షణా శిబిరాలను, నాటకోత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో

సీనియర్ నటి హేమ, శివజ్యోతి, జమ్మా చిన్న బాబు, సేనాపతి సాయిబాబు, రామకృష్ణ, హనీ, అలాగే సహ నట శిక్షకులు యశ్వంత్, సాయి కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చివరిగా తల్లితండ్రులు, పిల్లలు మాట్లాడుతూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అమ్మఒడి లో కోత విధించడం తగదు

ఆనందపురం(విజయభాను న్యూస్): విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మఒడి పథక లబ్ధిదారులను తగ్గించటమే ప్రభుత్వ లక్ష్యంగా వ్యవహరిస్తోందని , వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇంట్లో చదువుకున్న వాళ్ళ అందరికి పథకం వర్తిస్తుంది అని చెప్పి , అధికారంలోకి వచ్చిన తరువాత కుటుంబంలో ఒక్కరికే ఇస్తున్నారని, పథకం ప్రవేశ పెట్టినప్పుడు 15 వేలు అని చెప్పి, రెండో విడత ఇచ్చినప్పుడు పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్వహణ పేరిట 14 వేలు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేశారు అని, ఈ మూడో విడతలో మరీ దారుణంగా 2 వేలు కోత పెట్టి 13 వేలుకు పరిమితం చేస్తుందని, జనవరి లో ఇవ్వవలసిన మూడో విడత జూన్ నెలకు వాయిదా వేసి, ఇప్పటికే పలు తేదీలను మార్చిందని, ఇవే కాకుండా వివిధ రకాల నిబంధనల పేరుతో దాదాపు లక్షల్లో విద్యార్థులకు ఈ ఏడాది అమ్మఒడి కి దూరం పెట్టటాన్ని చూస్తుంటే ఈ పథకానికి లబ్ధిదారులను తగ్గించి, తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు అని చెప్పి వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వ పాఠశాలల మీద ఖర్చు చేస్తున్న తరుణంలో పాఠశాలల మరుగు దోడ్ల నిర్వహణ నాడు - నేడు పథకానికి వర్తించదా అని ప్రశ్నించారు. వీటి పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. మరోపక్క అమ్మఒడి నగదు వద్దనుకున్న వారికి ల్యాప్ టాప్ లు ఇస్తామని స్వయంగా సీఎం జగన్ ప్రకటించారని ఇప్పుడు వాటి ఊసే లేదనన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పై చిత్తశుద్ధి లేదు అనటానికి ఇదొక నిదర్శనమని విమర్శించారు. లబ్ధిదారులు అందరికీ ఈ పథకం వర్తించే టట్లు రెండో విడతలో చూడాలన్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు జగన్ ఆదేశాల మేరకు దక్షిణ నియోజకవర్గం లో జరిగిన ఇళ్ల పట్టాల పంపకాల కార్యక్రమానికి దక్షిణ నియోజవర్గం శాసనసభ్యులు గౌరవ వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో లో జరిగిన ఈ ఒక కార్యక్రమం లో 38 వార్డు వార్డు ప్రెసిడెంట్ సకల బత్తుల సన్నాసి రావు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు ధర్మకర్త జోన్ 3 టి ఎల్ ఎఫ్ ప్రెసిడెంటు బెహరావెంకటరత్నం, స్టేట్ సెక్రెటరీ మా రోజ్ శ్రీనివాస్, మత్స్యకారుల ప్రెసిడెంట్ వాసుపల్లి రాజు కడిమి ప్రసాద్ గురజాడ రవి ఎండాడ సురేష్ సార్ పిల్ల అరుణ మహిళా ప్రెసిడెంట్ ఎం సాయి,వి అరుణ ఎస్.అరుణ బి పావని బి.శ్రావణి దేవి శ్రీలక్ష్మి వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు సీనియర్ మహిళా విభాగం ఈ కార్యక్రమంలో అందరూ జీవీఎంసీ యుసి డి పిడి కమిషనర్ చక్రవర్తి, ఏ పి డి చిరంజీవి, పుణ్యవతి, సి ఓరత్నం హౌసింగ్ నాయుడు, ఎస్ ఎల్ ఎఫ్ ప్రెసిడెంట్లు ఆర్పీలు వార్డ్అడ్మిన్స్ సెక్రటరీలు వాలంటీర్లు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టరేట్ ఎదుట ఏపీ డబ్ల్యూజేఎఫ్ ఆందోళన

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు సంయుక్తంగా సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టాయి. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృత్తి పన్ను రద్దు చేయాలని,ఇళ్ల స్థలాలు కేటాయించాలని, విశాఖపట్నంలో 1996, 2009లో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను సత్వరం పరిష్కరించాలని, మీడియా అకాడమీ ఏర్పాటు చేయాలని, పెన్షన్ పథకం, ఆరోగ్య భీమా అమలు చేయాలని, జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలని కోరుతూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడు ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని, అక్రిడేషన్ల విషయంలో అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, కొత్తగా వృత్తి పన్ను ప్రతి జర్నలిస్టు 2500 రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. చాలీచాలని జీతాలు, అంతంతమాత్రంగా ఉన్న ఉద్యోగాలతో కాలం గడుపుతున్న జర్నలిస్టులు వృత్తి పన్ను చెల్లింపు దుర్లభమని అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, ఇళ్ల స్థలాలు కేటాయించాలని వృత్తి పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ కు వినతిపత్రం సమర్పించారు.



# జర్నలిస్టుల సమస్యలపై ఏపీ డబ్ల్యూజేఎఫ్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన




విశాఖపట్నం(విజయభాను న్యూస్): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు సంయుక్తంగా సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టాయి. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృత్తి పన్ను రద్దు చేయాలని,ఇళ్ల స్థలాలు కేటాయించాలని,విశాఖపట్నంలో 1996 మరియు 2009లో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల సమస్యను సత్వరం పరిష్కరించాలని,మీడియా అకాడమీ ఏర్పాటు చేయాలని, పెన్షన్ పథకం,ఆరోగ్య భీమా అమలు చేయాలని, జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలని కోరుతూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అంజనేయులు మాట్లాడుతూ గత మూడు ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని,అక్రిడేషన్లు విషయంలో అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తపరిచారు.ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, కొత్తగా వృత్తి పన్ను ప్రతి జర్నలిస్టు 2500 రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. చాలీచాలని జీతాలు,అంతంతమాత్రంగా ఉన్న ఉద్యోగాలతో కాలం గడుపుతున్న జర్నలిస్టులు వృత్తి పన్ను చెల్లింపు దుర్లభమని అన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనువ్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఆరోగ్య బీమా ఇళ్ల స్థలాలు కేటాయించాలని వృత్తి పన్ను మినహాయించాలని కోరారు,ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగర శాఖ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్,కార్యదర్శి ఎస్ అనురాధ, బ్రాడ్కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు,ఇతర నాయకులు శివ ప్రసాద్, జి. శ్రీనివాసరావు,దాడి రవికుమార్, వై. రామకృష్ణ,ఎన్.రామకృష్ణ, ఎమ్మెస్సార్ ప్రసాద్,చింతా ప్రభాకరరావు,ఎం.ఎ. ఎన్. పాత్రుడు,శివరాం, కె. వి. శర్మ,,నగేష్ ఎన్. బ్రహ్మానందం, సుధాకర్ , కామన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు అనంతరం జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ కు వినతిపత్రం సమర్పించారు.

# ఆఫ్షోర్ రిజర్వాయర్ కోసం సీఎం మాట్లాడడం ఆనందదాయకం

- రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- ఆఫ్షోర్ పనులు పునః ప్రారంభిస్తాం అన్న సీఎం
- దివంగత నేత మాజీ ఎంపి అప్పయ్యదొర కల సాకారం
- త్వరలో జీ.ఓ ఇస్తామన్న సీఎం జగన్
- శ్రీకాకుళం అమ్మ ఒడి వేదికపై పలాస ప్రాంత ప్రజలకు తీపికబురు



శ్రీకాకుళం (విజయభాను న్యూస్): గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఆఫ్సోర్ రిజర్వాయర్ పనులను పునః ప్రారంభం చేసేందుకు ప్రత్యేకంగా జి.ఒ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో అమ్మ ఒడి పథకం మూడవ విడత కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి వైఎస్ఆర్ ప్రభుత్వం ఒక సంకల్పం తో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పలాస ప్రాంత ప్రజలకు సాగు ,త్రాగు నీరు అందించేందుకు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు తరువాత వచ్చిన ప్రభుత్వాలు నత్తనడకన సాగించాయని అన్నారు. దివంగత నేత మాజీ ఎంపి హనుమంతు అప్పయ్యదొర కల ఆప్సోర్ రిజర్వాయర్ అని అన్నారు. తమను నమ్ముకున్న ప్రజలకు సాగు ,త్రాగు నీరు అందించాలని ఎంతో ఆశయంతో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ని ఒప్పించి ప్రాజెక్టు ను సాదించారని చెప్పారు. సీఎం జగనన్న తండ్రి చేపట్టిన ఆఫ్సోర్ ప్రాజెక్టు కు అదనపు నిధులు వెచ్చించే విదంగా ఒక జి.ఒ ఇస్తామని వేదిక మీద ముఖ్యమంత్రి మాట్లాడటం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. సీఎం ప్రకటనపై రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తో పాటు పలాస నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర కూడా హర్షం వ్యక్తం చేశారు. తన సోదరుడు అపురూప కల ఆఫ్సోర్ రిజర్వాయర్ నిర్మాణం అని ఆ కల తీరే రోజులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా తీరడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వైఎస్ కుటుంబం ద్వారా ఆఫ్సోర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అవుతుందనే నమ్మకం తనకు ఉందని అందుకె ఎటువంటి పదవులు ఆశించకుండా నిస్వార్ధంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. పలాస నియోజకవర్గం ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటారని మంత్రి అన్నారు.

# రాష్ట్రంలో ప్రతి 50 కి. మీ. కి పోర్ట్ లేదా ఫిషింగ్ హార్బర్

*-వచ్చే రెండేళ్లలో 1. 25 లక్షలు ఎంఎస్ఎంఈ ల ఏర్పాటు*
*-పారిశ్రామిక వేత్తల దగ్గరికి ప్రభుత్వం ప్రభుత్వమే వస్తుంది*
*- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్ నాధ్ వెల్లడి*




విశాఖపట్నం: రాష్ట్రంలో ప్రతి 50 కిలో మీటర్ల పరిధిలో ఒక పోర్టుకాని, ఫిషింగ్ హార్బర్ కానీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి నిర్ణయించు కున్నారు అని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్ నాథ్ తెలియ చేశారు. అంతర్జాతీయ ఎం. ఎస్. ఎం. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వుడా ఎరినా లో రాష్ట్ర స్థాయి ఎం.ఎస్.ఎం.ఈ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ. ఉన్న 974 కి. మీటర్ల సముద్రతీరాన్ని సద్వినియోగం చేసుకోడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తు న్నామని చెప్పారు. విశాలోని ఫార్మా కంపెనీలు తమఉత్పత్తులను ఎగుమతి చేసుకోడానికి సముద్ర తీరం ఎంతగానో ఉపయోగ పడుతుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు వాటన్నింటికోసం 15వేల కోట్లు రూపాయలు ఖర్చుచేస్తున్నామని ఆయన తెలియచేశారు. ఇటీవల దావోస్ వెళ్ళినపుడు ఆదిత్య మిట్టల్ ను సీఎం జగన్మో నరెడ్డి కలిసినప్పుడు మన రాష్ట్రంలోని తీరప్రాంతంలో భూమిని కేటాయిస్తే భారి స్థాయిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారని మంత్రి అమర్ వెల్లడించారు . అలాగే విశాఖపట్నంను బీచ్ ఇ.టి. హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలురూపొందిస్తున్నామని చెప్పాం.

అనేక దేశాలు పరిశ్ర మల ఏర్పాటుకు తహతహలాడుతున్నా వారికి అంతగా అవకాశాలు లేవని, అన్ని అవకాశాలు ఉన్న మనం ఎందుకు ఉపయోగించు కోకూడదని అమర్ ప్రశించారు. ఇక రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి సంకల్పించారని మంతి చెప్పారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో లక్షా 25 వేల ఎం. ఎస్. ఎం. ఈలను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, తద్వారా 15 వేల కోట్ల రుపాయల పెట్టుబడులను ఆకర్షించాలని, అలాగే 1,50,000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. పారిశ్రామికవేత్తలు అనుమతులు కోసం తిరగకుండా ప్రభుత్వ అధిక్నారులే వారిదగ్గరకు వస్తారని మంత్రి అమర్ తెలియ చేశారు. పారిశ్రామికవేత్తలు ఈ మెయిల్ ద్వారు తమ సమస్యలు తెలియ చేసినా వాటిని పరిష్కరించేందుకు ప్రభుతఅధికారులు వారిదగ్గరకు వెళతారని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్ట మన్నామని మంత్రి తెలిపారు. ఈపాతం నుంచి ఒక్క పరిశ్రమ కూడా తరలిపోకుండా జాగ్రత్త తీసుకుంటారని చెప్పారు. ఎం. ఎస్. ఎం ఈ ల ఆధారంగా పెద్ద పరిశ్రమలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నా మని చెపారు. చిన్న పరిశ్రమల వలనే రాష్ట్ర భవిష్యత్ బాగుతుందని సిఎం జగన్ నమ్మ కానికి అనుగుణంగా అడుగులు ముందుకు వేస్తున్నా మని మంత్రి అమర తెలియ.చేశారు ఇదిలా ఉండగా గాజువాక సమీపంలోని ఆటోనగర్ అనకాపల్లికి సమీపంలోని కోడూరు వద్దకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామని అమర్ చెప్పారు. ఇక్కడే 40 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం. ఈ లు యేర్పాటు చేయబోతున్నామని చెప్పాం. రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరక్టర్ సుజన మాట్లాడుతూ ఎం. ఎస్. ఎం.ఈ ల ప్రాధాన్యత అందరికి తెలియులన్న నిబద్ధతతో పని చేస్తున్నామని అన్నారు. ఎం.ఎస్.ఎం. ఈల ప్రాముఖ్యతను మరింత పెంచుతామని అన్నారు. చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధ్యయనంచేసి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కలెక్టర్ ర్ మల్లి కార్జున మాట్లాడుతూ రానున్న ఆరేళ్లలో చిన్న పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు విశాఖలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు రెండు క్లస్టర్లు కాలాయించాలని కోరారు. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ రవీంద్ర, ఎమ్మెల్సీ మాధవ్,మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు ఈ సమావేశంలో ప్రసంగించారు.

# జిల్లాలో పరిశ్ర మల స్థాపనకు మంచి అవకాశాలు ఉన్నాయి






ఆయన సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి సరైన ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూముల కేటాయింపుకు సంబంధించి తరచూ సమావేశాలను నిర్వహించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, పరిశ్రమల స్థాపన ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కృషి చేయాలన్నారు. పారిశ్రామిక వేత్తలకు సంబందించి సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వ అధికారులు తెలుసుకొని నేరుగా వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని, ఎంఎస్ఎంఈ లను ప్రమోట్ చేసేందుకు ఎంఎస్ఎంఈ రీ-స్టార్ట్ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎంఎస్ఎంఈ లకు పెద్దపీట వేసి వారిని ప్రోత్స హించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ రవీంద్రనాధ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం (పిఎం.ఇ.జి.పి) క్రింద సేవారంగలో పరిశ్రమల ఏర్పాటుకు రూ.20 లక్షల వరకు రుణ సహకారం ఉందని ఆయన తెలిపారు. పిఎంఈజిపి క్రింద ఎస్సీ, ఎస్టీ మహిళ, ఈబిసి, ఎక్స్ సర్వీస్ మెన్, దివ్యాంగులు తదితర వర్గాలకు గ్రామీణ ప్రాంతంలో 35 శాతం, పట్టణ ప్రాంతంలో 25 శాతం, ఇతరులకు గ్రామీణ ప్రాంతంలో 25 శాతం, పట్టణ ప్రాంతంలో 15 శాతం మార్జిన్ మనీ ఉందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు పరిశ్రమల శాఖ డైరక్టర్ శ్రీమతి సృజన మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశ్రామికవేత్తలు ఎంతో విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రస్తుతం వాటిని అదిగమించి అభివృద్ధి పథంలో పయనించేందుకు ఈ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఎంఎస్ఎంఈలతోపాటు క్లస్టర్ ల ఏర్పాటును కూడా ప్రోత్సహించాలన్నారు.

అనంతరం ఈ-ప్రగతి సాఫ్టవేర్ కంపెనీ రూపొందించిన ఎపి ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.సి మాధవ్, ఎంఎస్ఎంఈ నేషనల్ బోర్డ్ మెంబర్ విష్ణుకుమర్ రాజు, పరిశ్రమల అడిషనల్ డైరక్టర్ వల్లభాయ్ పటేల్, ఎంఎస్ఎంఈ డైరక్టర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గన్నారు.





# ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి
# ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం పట్టణంలో అమ్మఒడి కార్యక్రమం పర్యటనలో భాగంగా ఆయన సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి గం.9.45 ని లకు చేరుకున్నారు. వారికి బూడి ముత్యాలనాయుడు,

ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు , గుడివాడ అమర్నాథ్, పరిశ్రమలు , ఐ.టి శాఖ మంత్రి వర్యులు , గొలగాని హరి వెంకట కుమారి, మేయర్ జీవీఎంసీ, జే.సుభద్ర , జిల్లా పరిషత్ చైర్పర్సన్, బీవీ సత్యవతి , ఎంపీ అనకాపల్లి, అక్కరమాని విజయ నిర్మల, విఎంఆర్డిఎ చైర్పర్సన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే భీమిలి, కరణం ధర్మశ్రీ ఎమ్మెల్యే చోడవరం, తిప్పల నాగిరెడ్డి , ఎమ్మెల్యే గాజువాక, అన్నపురెడ్డి అదీప్ రాజ్, ఎమ్మెల్యే పెందుర్తి, వాసుపల్లి గణేష్ కుమార్ ఎమ్మెల్యే దక్షణం , వరుదు కల్యాణి ఎమ్మెల్సీ, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ, డా. ఏ.మల్లిఖార్జున, కలెక్టర్ విశాఖపట్నం, సిహెచ్ శ్రీకాంత్ , పోలీస్ కమిషనర్, జీ.లక్ష్మి షా, కమీషనర్ , జీవీఎంసీ., కే ఎస్ విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్, అమిత్ గార్గ్, అదనపు పోలీస్ కమీషనర్ భాస్కర్ రెడ్డి, ఆర్డీవో భీమిలి, తహసిల్దార్, గోపాలపట్నం తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికారు.






# దేశానికే ఆదర్శం 'అమ్మ ఒడి'

## - ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన 'నాడు- నేడు
## - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్



అనకాపల్లి(విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి జగన్మహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ప్రస్తుతించారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడవ విడత అమ్మ ఒడి పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ శ్రీకాకుళం జిల్లాలో సోమవారం ప్రారంభించారు. ఇదే సమయంలో అనకాపల్లి రావు గోపాలరావు కళా క్షేత్రలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ, అమర్ నాధ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమరనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల మంది తల్లులకు ఈ అమ్మ ఒడి లబ్ధి అందచేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్కు దక్కిందని అన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 80 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని అన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా నాడు - నేడు పథకం కింద 45 వేల పాఠశాలల రూపు రేఖలు మార్చిన ముఖ్యమంత్రి జగన్ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అమర్ అన్నారు. ఈ పథకం కింద మొదటి సంవత్సరం 4 వేలకోట్లు, 2022-23 సంవత్సరంలో 8వేలకోట్లతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నారని అమర్ పేర్కొన్నారు. గడచిన మూడు సంవత్సరాల్లో విద్యకోసం 40 వేలకోట్లు ఖర్చు చేశామని ఆయన తెలియ చేశారు.

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ అమ్మ ఒడి వంటి పథకం దేశంలో ఎక్కడా అమలు కావడంలేదని అన్నారు. ఇంగ్లీష్మడియం విద్యను అభ్యసిస్తే ప్రపంచం నలుమూలల్లో ఎక్కడికైనా వెళ్ళి విద్యార్థులు మెరుగైన ఉపాధిని సంపాదించుకో గలరని ముత్యాల నాయుడు చెప్పారు.అనకాపల్లి ఎం. పి. సత్యవతి మాట్లాడుతూ అమ్మ ఒడి పథకంలో కోత విధిస్తున్నారన్న విమర్శల్లో నిజం లేదని అన్నారు. 75శాతం అటెండెన్స్ వుంటేనే ఈ పథకం అందుతుందన్న విషయం పథకం ప్రారంభంలోనే ముఖ్యమంత్రి జగన్ చెప్పారని పేర్కొన్నారు. అమ్మ ఒడి పథకంతో విద్యావస్థలో పెనుమార్పులు వచ్చాయని అన్నారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది వున్నత స్థానాలకు చేరుకున్నారని , అదే స్థాయిలో పేద విద్యార్థులు ఎదగాలన్న లక్ష్యంలో జగన్ అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్నారు అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలిమ, ప్రసన్నలక్ష్మి, మందపాటి సునీత, అనకాపల్లి ఎం.పి.పి. సూరి బాబు, కలెక్టర్ రవి సుభాష్, డి.ఇ.ఓ. లింగేశ్వరరెడ్డి తహితరులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో సోమవారం విడుదల చేసిన అమ్మ ఒడి నిధులు 1, 58, 772 మంది తల్లుల ఖాతాల్లో జమైనాయి. సుమారు 238.158 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందింది. కాగా అమ్మ ఒడి పథకం గురించి చక్కగా వివరించిన చిన్నారులు ఇందు, రోహిణిలను మంత్రి అమరనాథ్ సత్కరించారు.

# ఉత్తమ పరిశోధనలకు గీతం పిహెచ్డి అవార్డు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సైన్స్, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ విభాగాలలో జరిపిన అధ్యయనాలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పలువురు పరిశోధక విద్యార్థులకు పిహెచ్డి డాక్టరేట్లను ప్రకటించింది. ఈ మేరకు గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ సోమవారం వెల్లడించారు. దక్షిణ భారత దేశంలో లభించే వాలరసి ఔషధ మొక్కలపై అధ్యయనం జరిపి కేన్సర్ వ్యాధి నివారణకు ఉపయోగపడే మూలకాలు ఉన్నట్లు గుర్తించినందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర పరిశోధక విద్యార్థి లావు వెంకటరమణకు పిహెచ్డి అవార్డు ప్రకటించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ ఔషధ మొక్క కేన్సర్ చికిత్సకు ఉపయోగపడగలదని డాక్టర్ లావు వెంకటరమణ పేర్కొన్నారు. రసాయనిక విభాగం ప్రొఫెసర్ బి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో తన అధ్యయనాలను జరిపినట్లు వెల్లడించారు. భారత దేశంలో ప్రజలు అధికంగా వినియోగించే కందిపప్పుకు సంబంధించి పంట దిగుబడి సమయంలో పంటపై దాడి చేసే కొన్ని పురుగుల నివారణకు మిశ్రమ జన్యు విధానాన్ని గుర్తించినందుకు బయోటెక్నాలజీ విభాగం పరిశోధకురాలు నల్లూరి నిర్మలకు గీతం పిహెచ్డి అవార్డును ప్రకటించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. కంది పప్పుపై దాడి చేసే హెలికోవరవ, ఆల్టర్ నేరియం వంటి పురుగుల కారణంగా 40 శాతం దిగుబడి తగ్గుతోందని తన పరిశోధన ద్వారా జన్యుమార్పిడితో ఆయన పురుగుల బారి నుంచి పంటను కాపాడవచ్చునని నిరూపితమైందన్నారు. ఐటి రంగం ఫార్మశీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులలో సంతృప్తి స్థాయి పై అధ్యయనం జరిపినందుకు గాను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పరిశోధక విద్యార్థి పి.రవీంద్రను గీతం పిహెచ్డి అవార్డును రిజిస్ట్రార్ ప్రకటించారు. ఉద్యోగుల జీతభత్యాలు, సంస్థల సహకారం, వృత్తిలో ఎదుగుదల, పనిస్థలాలలో సౌకర్యాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ఈ అధ్యయనం జరిపినట్లు డాక్టర్ పి.రవీంద్ర తెలిపారు. ప్రొఫెసర్ ఎ.శ్రీరామ్ పర్యవేక్షణలో తన పరిశోధన జరిపినట్లు ఆయన వెల్లడించారు.

# అమ్మఒడి పథకం ఒక వరం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున




**గాజువాక,** (విజయభాను న్యూస్) : : రాష్ట్ర ప్రభుత్వం పేదపిల్లల విద్యకోసం అమలు చేస్తున్న అమ్మఒడి పథకం ఒక వరం అని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడవ విడత అమ్మ ఒడి పథకాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ శ్రీకాకుళం జిల్లాలో సోమవారం బటన్ నొక్కి 43.96 లక్షల మంది తల్లుల ఖాతాల్లో, 82.31 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చుతూ.. రూ.6,594.60 కోట్లు జమ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాజువాక నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్లో పాఠశాల - విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు , తల్లితండ్రుల సమక్షంలో కలెక్టర్ విశాఖ జిల్లా అమ్మఒడి పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమీషనర్ లక్ష్మి షా, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుగారు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , జీవీఎంసీ మేయర్ గోలగాని హరివెంకట కుమారి , విఎంఆర్డీఏ చైర్ పర్సన్ అక్కరమని విజయ నిర్మల,డి సి ఎం ఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి పిల్లల తల్లిదండ్రులు , వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయం నుంచి తిరుగు పయనమైన సీఎం జగన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా విశాఖచేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో తిరిగి మధ్యాహ్నం గం.2.13ని.లకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. అనంతరం విశాఖ నుంచి విజయవాడకు గం.2.14 ని.లకు ప్రత్యేక విమానంలో తిరుగు పయనమయ్యారు. ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పరిశ్రమలు ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, అదనపు పోలీస్ కమీషనర్ అమిత్ గార్గ్, ఎయిర్ పోర్టుకు చేరుకొని ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

# సి.యం.జగన్ పర్యటనలో కేంద్ర మాజీ మంత్రి అలక



శ్రీకాకుళం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం పర్యటనలో ప్రొటోకాల్ వివాదం తలెత్తింది. ప్రొటోకాల్ జాబితాలో తన పేరు లేదంటూ కేంద్ర మాజీ మంత్రి, వైకాపా నేత కిల్లి కృపారాణి అలిగారు. ఆర్అండ్బీ అతిథిగృహం వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు వచ్చిన కృపారాణి.. ప్రొటోకాల్ జాబితాలో పేరు లేకపోవడంపై అసంతృప్తికి గుర య్యారు. ఇదేమైనా న్యాయమా అంటూ అధికారులను నిలదీశారు. 'నా పేరే మర్చిపోయారా..' అంటూ ఆక్రోశం వ్యక్తం చేశారు. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్.. ఆమెను బుజ్జగించే ప్రయత్నం చేసినా శాంతించలేదు. చివరకు మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ స్వయంగా కృపారాణి కారు దగ్గరకు వెళ్లి బతిమిలాడారు. అయినా ఆమె శాంతించక.. అక్కడ నుంచి వెళ్లిపోయారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com